


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం 1 జనవరి 2025 5 పేజీలు

### ఇందిరమ్మ ఇళ్ల

## సర్వేను పరిశీలించిన కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ది చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న మొబైల్ యాప్ సర్వేను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం పరిశీలించారు. మోపాల్ మండల కేంద్రంతో పాటు కులాస్ పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజాపాలన సందర్భంగా దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సర్వేయర్లు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. కలెక్టర్ స్వయంగా దరఖాస్తుదారుల ఇళ్లను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సొంత స్థలం కలిగి ఉన్నారా, ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇంటి యజమాని ఎవరు, పాత పెంకుటింట్లో ఉంటున్నారా లేక పక్కా గృహమా, నివేశన స్థలానికి సంబంధించి ఏమైనా ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయా? తదితర అంశాలను పరిశీలిస్తూ మొబైల్ యాప్ లో వివరాలు నమోదు చేయించారు. ఇప్పటివరకు ఎంత మంది దరఖాస్తుదారుల వివరాలను సర్వే యాప్ లో అప్లోడ్ చేశారు, ఇంకా ఎన్ని మిగిలి ఉన్నాయని వివరాలు ఆరా తీశారు. దరఖాస్తుదారుల వృత్తికి సంబంధించి యాప్ లో కొత్తగా చేర్చిన అప్షన్లు వస్తున్నాయా? సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు దృష్టికి వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. పురాతన, శిథిలావస్థకు చేరిన పాతకాలం నాటి ఇళ్లలో నివాసం ఉంటున్న వారు ఎవరైనా వాటి స్థానంలో కొత్త ఇళ్లను నిర్మించుకునేం దుకు ముందుకు వస్తే, అలాంటి వారి వివరాలను కూడా సర్వే యాప్ లో పొందుపర్చాలని అన్నారు. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వపరంగా లబ్ది చేకూరేందుకు వీలుగా జాగ్రత్తగా వివరాలు నమోదు చేయాలని, సర్వే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట మోపాల్ తహశీల్దార్ రామేశ్వర్, ఎంపీడీఓ మోహన్, ఎంపీఓ కిరణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి హన్మాన్ రాజ్ తదితరులు ఉన్నారు.




### ఉద్యోగాలు ఇప్పిస్తానంటున్న

## దళారులను నమ్మొద్దు..

### - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి రాజశ్రీ

**సూర్యా నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



జిల్లా వైద్యఆరోగ్య శాఖలో ఉద్యోగా లంటూ పోన్లు చేస్తూ 25,000/- ఇస్తే జాబ్ గ్యారంటి అని అభ్యర్థు లను, ప్రజలను మోసం చేస్తున్న అక్రమా ర్కులను తీవ్రంగా హెచ్చరి స్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి రాజశ్రీ తెలిపారు. స్టాఫ్ నర్స్ ఉద్యోగాలకోసం మెరిట్ జాబితా సిద్ధం చేశామని రూ.1.40 లక్షలు ఇస్తే ఉద్యోగం గ్యారంటి అంటు అభ్యర్థులకు కొందరు ఫోన్స్ చేస్తున్నారని , అడ్వాన్సుగా 25 వేలు ఫోన్ పే చేస్తే మీకు ఉద్యోగం ఇస్తానని లేకుంటే జాబితాలో మీ పేరు ఉండదని సోమవారం పలువురు అభ్యర్థులకు ఫోన్లు వచ్చినట్లు పత్రికల ద్వారా తెలిసినందున ఈ విష యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలియజేశారు. ఎటువంటి నియామకలైన శాఖ పరమైన నియమ నిబంధనలు, మెరిట్, రోస్టర్ ప్రాతిపాదికన ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుందని దీనికి జిల్లా స్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన ఉన్నటువంటి జిల్లా నియామక కమిటీ (డి ఎస్ సి ) ద్వారా అర్హులైన వారిని నియమించడం జరుగుతుం దన్నారు.కావున జిల్లా ప్రజలు ముఖ్యంగా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఎటువంటి పుకార్ల ను నమ్మకుండా పోలీసులను ఆశ్రయించాలని పత్రికాల్లోని వచ్చిన ఫోన్ నంబర్ 9038108948 ను పోలీసు లకు అందజేసీ కాల్ రికార్డిం గ్, అది ఎవరి వద్ద నుండి ఫోన్ కాల్సు వచ్చాయో తెలుసుకోవ డానికి ఫిర్యాదు చెయాలన్నారు. అందరూ అపమత్తంగా ఉండి ఉద్యోగాలకోసం ఎవరూ కూడ మోసపోవ ద్దన్నారు. ఏమైనా సందేహాలుంటే జిల్లా వైద్య ఆరోగ్యా శాఖాధికారి కార్యాలయంలో సంప్రదించాలాని సూచించారు.

### మేడమీద మేడ...!

## అనుమతులు ఏడ..?

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద మండల పరిధిలో పట్టణ ప్రణాళిక అధికారుల అండతో కొందరు వ్యక్తులు ప్లానుకు విరుద్ధంగా అదనపు అంతస్తులు నిర్మించారు నిర్మిస్తున్నారు కూడా. జీ ప్లస్ టూకి అనుమతులు తీసుకోగా, ఇప్పుడిక్కడ జీ ప్లస్ త్రీ తో పాటు జీ ప్లస్ ఫోర్ భవనాలు కూడా కన్పిస్తున్నాయి. భవన నిర్మాణ సమయంలో పట్టణ ప్రణాళిక అధికారులు చూసి చూడనట్లుగా వదిలేశారు. వీరు నిర్మించే జీం3, జీం4 భవనాలకు అనుమతుల విషయంలో ఎక్కువగా వసూళ్లు చేస్తున్నారు. కనిష్ఠంగా రూ.లక్ష, గరిష్ఠంగా రూ.5 లక్షల వరకు తీసుకుంటున్నారు. కొందరు వార్డు ప్లానింగ్ కార్యదర్శులు, బిల్డింగ్ ఇన్స్పెక్టర్లు కలిసి చేస్తున్న అక్రమ వసూళ్లలోపై అధికారులకూ వాటాలు అందుతున్నాయని, ప్రతేక అధికారి ఎమ్మార్వో కి తెలిసే ఇది అంతా జరుగుతున్నది అని మండల ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. ఒక బంగారు దుకాణం యజమాని రూల్స్ కి విరుద్ధంగా 6 అంతస్తుల భవనాలు 2 నిర్మించిన ఎవరు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.



### నిజామాబాద్ ప్రజలు నిబంధనలు

## తూ.చ తప్పకుండా పాటించాలి

### - ఇంచార్జీ పోలీస్ కమీషనర్ వెల్లడి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా విగ్రహాలను ప్రతిష్టించరాదు, ముఖ్యంగా జనరద్దీగా ఉండే ప్రాంతాలు, పార్కులు, ఐలాండ్ ప్రభుత్వ భవనాలు లాంటి చోట్ల ఎటువంటి విగ్రహాలను ఏర్పాటు చేపట్టరాదు. విగ్రహాల ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలోని కమిటీ యొక్క అనుమతులు తప్పనిసరిగా పొందవలసి ఉంటుందిలి. ఎక్కువ శబ్ధంతో డి.జే లను ఏర్పాటుచేయరాదని, ఇలా చేయడం వల్ల దీర్ఘకాలి కంగా అనారోగ్యంతో బాధపడే వృద్ధులు, చిన్న పిల్లలు, మహిళలు ఇబ్బంది పడే అవకాశాలు ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. రెసిడెన్షియల్ స్థలంలో, కమర్షియల్ స్థలాల్లో రాత్రి సమయంలో 55 డెసిబెల్స్ సౌండ్ వాడాలని, రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు డి.జే ల సౌండ్ సిస్టం పూర్తిగా నిషేదం గలదు. పోలీసుల అనుమతి తప్పనిసరి (మిగతా 2లో)

## వసంత లక్ష్మి ఇందూర్‌కి గర్వకారణం

### - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులో స్థానం దక్కించుకున్న యోగ మాస్టర్ వసంత లక్ష్మిని లిఅర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తన క్యాంపు కార్యాలయంలో సన్మానించడం జరిగింది. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు వసంతలక్ష్మీ (మిగతా 2లో)



# నిజామాబాద్ ప్రజలు నిబంధనలు తూ.చ తప్పకుండా పాటించాలి

**(మొదటి పేజి తరువాయి)**

తీసుకోవాలి.ఊరేగింపులు, బహిరంగ సభల్లో పరిమితులకు మించిన ధ్వని శబ్దం ఉత్పత్తి చేసే డి.జేలు సౌండ్ సిస్టంలు నిజామాబాద్ కమీషనరేటు పరిధిలో నిషేదం గలదు. ఎవరైనా సభలు, సమావే శాలు జన సంచార ప్రదేశాల్లో లౌడ్ స్పీకర్లు పెట్టాలని భావిస్తే సంబంధిత అధికారుల నుండి ముందస్తుగా అనుమతి తీసుకోవాలి. 500 మందితో కూడిన సమావేశాలు లేదా సభలు నిర్వహించాలని భావిస్తే సంబంధిత అసిస్టెంటు పోలీస్ కమీషనర్ అనుమతి తప్పనిసరి 500 మంది కంటే ఎక్కువ జనాలతో కూడిన కార్యక్రమనికి 72 గంటల ముందుగా పోలీస్ కమీషనర్ గారి అనుమతి తీసుకోవాలి. మాల్స్, సినిమా థియేటర్స్, హెూటల్స్, ఎగ్జిబిషన్, బిజినెస్ ప్రదేశాల వద్ద ప్రజల కోసం సెక్యూరిటి నిబంధనలు తప్పనిసరి పాటించాలి. ప్రతీ ఒక్కరు క్యూ పద్ధతిని తప్పనిసరి పాటించాలి. డ్రోన్ ల వాడకం వలన ఎక్కువ ప్రమాదాలు పొంచి ఉన్న నేపద్యంలో నియంత్రణ చర్యలు తీసుకోవడం జరగుతుందని, ఈ డ్రోన్ల ఉపయోగం వలన జనజీవనానికి విఘాతం కలగడమే కాకుండా,శాంతి భద్రతలకి విఘాతం వాటిల్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, ఎవరయినా ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రారంభించదలచినచో ముందస్తుగా సంబంధిత ప్రభుత్వ సంస్థలు, పోలీసు మరియు ఏవియేషన్ అధికారుల నుండి క్లియరెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలి. జిల్లాలో నకిలీ గల్ఫ్ ఏజెంట్లకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, పాస్పోర్టు, వీసా, రవాణా, టూరిస్ట్ తదితర సేవలు, కల్పిస్తామని,మాయమాటలు చెప్పి చాలా మంది గల్ఫ్ ఏజెంట్లు , అనదికారికంగా వ్యాపారాలు నిర్వహిస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు కావున జిల్లా ప్రజలు గల్ఫ్ ఏజెంట్లకు తమ ఇల్లు అద్దెకు ఇచ్చే ముందుజాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. అటువంటి వారు అద్దెకు వస్తే ముందస్తుగా వారి సమాచారాని సంబంధిత పోలీసు స్టేషన్ వారికి తెలియజేయండి. ఎవరైనా అనుమానస్పదంగా కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి.నిజామాబాద్ జిల్లాలో "ఎ" (పెద్దలు) సర్టిఫికేట్ పొందిన సినిమాలను మైనర్లు చూడటానికి థియేటర్ ను అనుమతించరాదులి. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వ్యక్తులు నిజామాబాద్ వీదుల్లో చట్టాన్ని గౌరవించే పౌరుల పట్ల ముఖ్యంగా మహిళలు మరియు పిల్లల పట్ల అసభ్యకరమైన వికృత మరియు అసభ్యకరమైన ప్రవర్తన ను ప్రదర్శిస్తున్నట్లు నివేధికలు సూచిస్తున్నాయి. సాధారణంగా రోడ్డు వినియోగదారులకు మరియు ముఖ్యంగా మహిళలు మరియు పిల్లలకు చికాకు మరియు ఆటంకము కలిగించి ప్రజా ప్రశాంతతకు దారితీస్తుంది. కావున బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడాన్ని నిషేధిస్తూ ఆదేశాలు జారీచేయడం జరిగిందిలి. ముఖ్యగమనిక:పైన తెలియజేసిన నిబంధనలను ఎవ్వరయినలి లిఅతిక్రమించినయెడలలి లివారిపై సంబంధిత చట్టాల ప్రకారం తగు చర్యలు తీసుకోవడానికి నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలోని నిజామాబాద్,ఆర్మూర్, బోధన్ డివిజన్ లోని పోలీస్ స్టేషన్, ఎస్.హెచ్.ఓలకు / ఎస్.ఐలకు నిజామాబాద్ ఇంచార్జ్ పోలీస్ కమీషనర్ శ్రీమతి సి. హెచ్. సింధూ శర్మ, ఐ.పి.యస్., గారు అధికార ఉత్తర్వులను జారీచేయడం జరిగింది. ఇట్టి ఉత్తర్వులు తేది: 01-01-2025 నుండి తేది: 15-01-2025 వరకు అమలులో ఉంటుంది కావున ప్రజలందరూ సంబంధిత పోలీస్ అధికారులకు సహకరించగలరు.

# సమగ్ర శిక్ష ఉద్యోగస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- వెంటనే విద్యాశాఖ మంత్రి నియమించి వీరి సమస్యలను పరిష్కరించాలి**

**- భారతీయ విద్యార్థి మోర్చ బీవీఎం రాష్ట్ర కార్యదర్శి జీవియం విఠల్ డిమాండ్**

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

సమగ్ర శిక్ష ఉద్యోగస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని భారతీయ విద్యార్థి మోర్చా ఆధ్వర్యంలో వారి నిరవధిక సమ్మెకు మద్దతు ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వియం విఠల్ మాట్లాడుతూ., తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్ష ఉద్యోగస్తులు గత కొన్ని రోజులుగా వారి యొక్క న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని నిరవధిక సమ్మె చేస్తున్నారు. వీరి వల్ల విద్యా వ్యవస్థ పూర్తిగా స్తంభించిందని అన్నారు.గత ప్రభుత్వం కూడా వారి సమస్యలు పరిష్కరించకుండా వారిని మభ్యపెడుతూ వచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రచార కార్యక్రమాలలో సమగ్ర శిక్ష ఉద్యోగస్తులను రెగ్యులర్ చేస్తామని ఉద్యోగ



భరోసా కల్పిస్తామని ప్రకటించడం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి తాను స్వయంగా వారితో మాట్లాడి మీ సమస్యలను మా ప్రభుత్వం ఏర్పడితే 100 రోజుల్లో మిమ్మల్ని ప్రభుత్వ ఉద్యోగస్తుల గుర్తించి ప్రభుత్వం నుంచి అచ్చే బెనిఫిట్ అని అందిస్తామని రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కానీ ప్రభుత్వం ఏర్పాటు సంవత్సరం గడిచింది కానీ వారి సమస్యలు ప్రభుత్వం పట్టించుకోకుండా వారితో సంప్రదింపులు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు.సమగ్ర శిక్ష ఉద్యోగస్తుల సమ్మెల ఉండడం వల్ల కేజీబీవి లో విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారు. విద్యాశాఖ కార్యాలయాలు ఆపరేటర్స్ లేకపోవడం వల్ల మూసివేస్తున్నారు. విద్యార్థులు జీవితాలతో చెలగాటమడితే ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు అన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వీరి సమస్యలను పరిష్కరించి వారిని న్యాయమైన డిమాండ్లను నెరవేర్చి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తా ఉన్నాం. లేనిపక్షంలో విద్యాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రావణ్ ,అజయ్, అభిలాష్ తదితరు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

**సూర్య మోర్తాడ్**



మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ జన్మదినం సందర్భంగా డిసిసిబి డైరెక్టర్ మోత్కు భూమన్న అంగన్వాడి కేంద్రాల్లో గల పేద విద్యార్థిని, విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నుల పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. అంగన్వాడి కేంద్రాల్లో సుమారు 50 మంది విద్యార్థిని, విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులను అందజేసినట్లు తెలిపారు. ముత్యాల సునీల్ కుమార్ అనునిత్యం పేదవారికి సహాయం చేయాలని చెబుతుంటారని ఆయన అడుగుజాడల్లోనే మేమందరం నడుచుకోవడం కర్తవ్యం గా భావిస్తామన్నారు. సునీల్ కుమార్ అంటేనే చిన్న పెద్ద తారతమ్యం లేకుండా అభిమానించేవారు అధిక మొత్తంలో ఉంటారన్నారు. ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం అందించే మహాను భావుడని అందుకే మండలం పరిధి గ్రామాల్లో జన్మదిన వేడుకలను ఘన ంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో కమ్మర్ పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నవీద్, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ప్రకడ్బందీగా నిర్వహించాలి

**సూర్య రెంజల్**



గ్రామాలలో చేపట్టే ఇందిరమ్మ గృహాల సర్వేను ప్రకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో వెంకటేష్ జాదవ్ సూచించారు. రెంజల్ మండలలోని నీలా గ్రామంలో ఇందిరమ్మ గృహాల సర్వేను చేపడుతున్న తీరును పంచాయతీ కార్యదర్శితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నటువంటి ఇందిరమ్మ గృహాల కేటాయింపులో గ్రామస్థాయిలో ఉండే వారి యొక్క నివేదిక సర్వేను ప్రకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఇంటింటికి వెళ్లి సర్వేలో వారి యొక్క పూర్తి వివరాలను మొబైల్ యాప్లో నమోదు చేసే ప్రక్రియను పరిశీలించారు. ఆయన వెంట సూపరిడెంట్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సాయిలు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వసంత లక్ష్మి ఇందూర్ కి గర్వకారణం

**(మొదటి పేజి తరువాయి)**

గతంలో నోబుల్ వరల్డ్ రికార్డు,ఇండియా బుక్ ఆఫ్ రికార్డు సాధించి మొక్క ఓని దీక్షతో గిన్నిస్ బుక్ రికార్డ్ లక్ష్యంగా సమాకోనాసనంలో గత రికార్డ్ ను అధిగమించి ఏకధాటిగా 3 గంటల 48 నిముషాలు అసనం వేసి కొత్త రికార్డు సృష్టించి గిన్నిస్ బుక్ రికార్డులో స్థానం దక్కించుకోవడం ఇందూర్ బిడ్డగా అందరికి గర్వకారణం అన్నారు. ఇందూర్ జిల్లా అంటేనే యోగ, క్రీడాలు,సంస్కృతి కళలకు పెట్టిన పేరని అన్నారు, నేటి యువతరం విద్యతో పాటు మానసిక, శారీరక ఉల్లాసం కోసం యోగ, క్రీడలు వంటి వాటిపై దృష్టి పెట్టాలని సూచించారు. వసంత లక్ష్మిని గిన్నిస్ బుక్ రికార్డులో నెలబెట్టిన యోగ గురువు రాంచందర్ గారిని ప్రత్యేకంగా అభినందించి, సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుభాష్ , రవలి,సుమలత, శివరాజ్,హేమదర్,తదితరులు పాల్గొన్నారు.

## దాడికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు

**సూర్య రెంజల్ :**

ఇద్దరిపై దాడికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సాయన్న తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు వివరాల్లోకి వెళ్తే మండలంలోని వీరన్న గుట్ట తండా కు చెందిన జాదవ్ ఫాకీర పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. తాండకు చెందిన మరో కుటుంబానికి చెందిన మహిళలపై దాడికి పాల్పడడంతో, ఇద్దరికీ తీవ్ర గాయాలు కావడంతో రాథోడ్ జన్ని బాయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, వ్యక్తిపై కేసు నమోదు చేసి, రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.



## రాష్ట్ర సీఎం కప్ సాఫ్ట్ బాల్ పోటీలలో జిల్లా మహిళల జట్టు ప్రథమ స్థానం పురుషుల జట్టు ద్వితీయ స్థానం

**సూర్య నిజామాబాద్ రూరల్**

ఈనెల 28 నుండి 31 వరకు మెదక్ జిల్లా స్టేడి యంలో జరిగిన తెలం గాణ రాష్ట్ర సీఎం కప్ సాఫ్ట్ బాల్ పోటీలలో మహిళల గ్రాండ్ ఫైనల్ లో జిల్లా జట్టు సిద్దిపేట జట్టుపై 1-0 పరుగుల తేడాతో విజయం సాధించి టోర్నమెంట్ ఛాంపియన్గా నిలిచింది. పురుషుల గ్రాండ్ ఫైనల్ లో హైదరాబాద్ జట్టు తో జరిగిన మ్యాచ్లో నువ్వా నేనా అన్నట్టు ఉత్కంఠ భరితంగా సాగిన 6-7 పరుగుల తేడాతో ఓటమి చెంది టోర్నమెంట్ లో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నట్లు జిల్లా డివైస్ ఓ ముత్తన్న మరియు జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్ తెలిపారు. జిల్లా జట్లు విజయం సాధించడం సందర్భంగా జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ చైర్మన్ బద్దంలింగారెడ్డి, అధ్యక్షులు వి ప్రభాకర్ రెడ్డి, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి బొజ్జ మల్లేష్ గౌడ్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు లింగయ్య, ప్రధాన కార్యదర్శి గంగాధర్, జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్ మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సొప్పరి వినోద్, జిల్లా సాంఘిక సంక్షేమ పాఠశాలల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పి నీరజ రెడ్డి, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ లు జైడి రాజ్ కుమార్, పవన్, సంగీతరావు, రాజేందర్, వెంకటేశ్వరరావు , చిప్ప నవీన్, సురేష్, భూపతి, ఎస్ గంగాధర్ తదితరులు అభినందించారు. జట్లకు కోచ్ మేనేజర్లుగా ఎం గంగ మోహన్, ఎం సుజాత, ఈ నరేష్, హెచ్ అనికేత్ లు వ్యవహరించారు.

## కామారెడ్డి డి.ఎస్.పి బదిలీ

**సూర్య కామారెడ్డి క్రైమ్**



కామారెడ్డి డి.ఎస్.పి నాగేశ్వరరావు మంగళవారం రోజున బదిలీ అయ్యారని ఈమెరకు జిల్లా పోలీసు కార్యాలయానికి బదిలీ ఉత్తర్వులు వచ్చినట్లుగా తెలిసింది. ఈ సంవత్సరము2024 ఫిబ్రవరి 20న కామారెడ్డి డిఎస్పీగా నాగేశ్వరరావు బాధ్యతలు చేపట్టారు. 10 నెలల పాటు ఆయన కామారెడ్డిలో విధులు నిర్వహించారు.కాగా నాగేశ్వరరావుజిల్లా ఎస్పీ కార్యాలయంలో రిపోర్టు చేయాల్సిందిగా ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు తెలుస్తోంది. పోస్టింగ్ ఎక్కడ ఇస్తారనేది ఇంకా తెలియరాలేదు. అయితే అడిషనల్ ఎస్పీగా కొత్తగా వచ్చిన చైతన్య రెడ్డి కామారెడ్డి డిఎస్పీగా వ్యవహరించనున్నట్లు సమాచారం డిఎస్పీ కార్యాలయంలో చైతన్య రెడ్డి కొరకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

# స్వాతంత్ర్యోద్యమ నాటి పత్రిక - సూర్య దిన పత్రిక

**సూర్య రాజంపేట**



స్వాతంత్రోద్యమ కాలంలో ప్రజలను చైతన్యం చేసిన తెలుగు పత్రికల్లో సూర్య దిన పత్రికకు ప్రత్యేక స్థానం ఉంది. తెలుగు ప్రజల్లో సామాజిక, ఆర్థిక రాజకీయ చైతన్యాన్ని తీసుకురావడంలో ప్రధాన పాత్ర పోషించింది. అదే విధంగా నేటికీ సూర్య దిన పత్రిక విలువలతో, నిష్పాక్షికతతో, ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేస్తూ ముందుకు సాగుతోంది. మంగళవారం రాజంపేట తాసిల్దార్ కార్యాలయంలో 2025 సంవత్సరానికి సంబంధించిన సూర్య దిన పత్రిక క్యాలెండర్‌ను తాసిల్దార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ, "స్వాతంత్రోద్యమ నాటి పత్రిక అయిన సూర్య ప్రజలకు చైతన్యం కల్పించిన గౌరవప్రదమైన పాత్రికేయ సంస్థ తప్పుడు సమాచారం నుండి దూరంగా ఉంటూ, ప్రజల వాస్తవాలను బయటపెట్టడంలో ఇది ఒక అగ్రగామి పత్రికగా నిలిచింది" అని అన్నారు.

**- సుదీర్ఘ చరిత్ర...**


సూర్య దిన పత్రిక నిష్పక్షపాత జర్నలిజానికి ప్రతీక స్వాతంత్రోద్యమ సమయంలో జనగామల ఆవేశాన్ని ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబిస్తూ ప్రజలకు పౌర హక్కులు, సమానత్వం, స్వాతంత్ర్యం వంటి భావాలను ప్రసారం చేసింది. ఈ పత్రిక ప్రజల భావజాలానికి అద్దం పట్టడమే కాకుండా, వారి ఆవేదనలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లింది.

**- క్యాలెండర్ ఆవిష్కరణ...**


తాసిల్దార్ మాట్లాడుతూ, "సూర్య క్యాలెండర్ ప్రజల జీవితాల్లో ప్రత్యేక స్థానం కలిగి ఉంది. ఇది కేవలం ఒక క్యాలెండర్ మాత్రమే కాదు, ప్రతి తెలుగు ఇంట్లో కాల చక్రాన్ని తెలియజేసే ఒక నమ్మకమైన సాధనం" అని చెప్పారు. కార్యక్రమంలో పత్రికా ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

**- సమకాలీన పాత్రికేయత...**

నేటికీ సూర్య దిన పత్రిక తన విలువలను పాటిస్తూ ముందుకు సాగుతోంది. ప్రజల సమస్యలను వెలుగులోకి తేవడంలో, వారికి స్ఫూర్తిని అందించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. జర్నలిజం మారుతున్నప్పటికీ, సూర్య తన నైజాన్ని అలాగే కొనసాగిస్తూ, ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానాన్ని నిలుపుకుంటోంది. సూర్య దిన పత్రిక నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరిస్తూ, ఆధునిక తరం కోసం సమగ్రమైన సమాచారాన్ని అందిం చేందుకు సిద్ధంగా ఉంది. ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు, డిజిటల్ మీడియా ద్వారా పత్రిక తన వ్యాపతాన్ని విస్తరిస్తోంది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పాత్రికేయులు, ప్రజా ప్రతినిధులు, దిన పత్రిక ఉద్యోగులు పాల్గొని సూర్య పత్రికపై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. సూర్య దిన పత్రిక తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తుందని అంతా ఒకటిగా అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ అశోక్, రాజంపేట ఎస్సై పుష్పరాజ్, స్థానిక పోలీస్ అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శి అశోక్, శ్రీ శారద శిశు మందిర్ పాఠశాల ప్రధానోపాధ్యా యులు పండరి నాద్, రాజంపేట సూర్య రిపోర్టర్ నర్సింలు పాల్గొన్నారు.







## నూడా చైర్మన్ సన్మానించిన సాయిబాబా ఆలయ కమిటీ

**సూర్య ఇందుర్**



హమల్ వాడిలో గల శ్రీ సంతోషి మాత సాయిబాబా ఆలయ అభివృద్ధి కమిటి ఆహ్వానం మేరకు నూడా చైర్మన్ కేశ వేణు గుడిలో జరుగుతున్న పనులని మంగళవారం సమీక్షించడం జరిగింది. అలాగే ఆలయ కమిటీ నూడా చైర్మన్ సన్మానం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కొరకు తన వంతు సహకారంగా లక్ష రూపాలు ఇస్తా అని తెలియజెయ్యడం జరిగింది. ఆలయాల అభివృద్ధి కొరకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తవత్సలం, ఎర్రం గంగాధర్, విక్కీ యాదవ్, నరేందర్ గౌడ్ ఆలయ కమిటి సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ఉపాధి హామీ కూలీల వేతనాన్ని 600కు పెంచాలి

**సూర్య రెంజల్**



ఉపాధి హామీ కూలీల వేతనాన్ని 600కు పెంచి, 200 రోజుల పని దినాన్ని కల్పించాలంటూ అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్ డిమాండ్ చేశారు. మంగళవారం రెంజల్ మండలంలోని బోర్గం గ్రామంలో గోడ పోస్టర్ల ఆవిష్కరణ చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్న సన్నకారు, మధ్యతరగతి రైతులకు శరత్తులు లేకుండా రుణమాఫీ చేయాలన్నారు. సామాజిక ఆర్థిక రాజకీయ, న్యాయం అమలు చేయాలని కోరారు. పోడు భూమి సాగుదారులకు పట్టాలు ఇవ్వాలని,భూమిలేని వారికి ప్రభుత్వ భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు.నిరుద్యోగులకు ఉద్యోగా అవకాశాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పుట్టి నాగన్న, మండల అధ్యక్షులు పెద్దలు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పార్వతీ రాజేశ్వర్, జిల్లాసహాయ కార్యదర్శి షేక్ నసీర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఓడ్డెన్న, సిద్ధప్ప, జబ్బర్, సుదర్శన్, మైసయ్య, శివాజీ, తరుణ్, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయునికి వీడుకోలు సన్మానం

**సూర్య - నవీపేట్**



మండలంలో గల మద్దేపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా ఆరు సంవత్సరాల విధులు నిర్వహించిన ఉపాధ్యాయుడు పిఆర్టియు రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు భవంతి గోవర్ధన్ కు మంగళవారం మద్దేపల్లి పాఠశాల విద్యార్థులు చపట్లతో ఘనంగా వీడ్కోలు పలికారు. అనంతరం నవీపేట్ మహోదయ క్లబ్ ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహోదయ క్లబ్ అధ్యక్షుడు భూంరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలని విద్య బోధన చేస్తూ విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అమోఘమని పాఠశాల విద్యార్థుల అభివృద్ధి కొరకు వారు చేసిన సేవలు అభినందనీయమని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు పరమేశ్వర్, దేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిక్కనూర్ ఇంచార్జ్ ఎస్ఐగా ఆంజనేయులు

**సూర్య- బిక్కనూర్**



మండల ఇన్చార్జ్ ఎస్ఐగా దోమకొండ ఎస్సై ఆంజ నేయులును జిల్లా ఎస్పీ సింధు శర్మ ఆదేశాల మేర కు నియమించారు. బికనూర్ ఎస్సైగా పనిచేసిన సాయికుమార్ ఇటీవల ఆత్మహత్య చేసుకోవడంతో దోమకొండ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఆంజ నేయులుకు బిక్కనూర్ ఎస్సైగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ఎస్ఐ ఆంజనేయులు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

## సొసైటీ క్యాలెండర్ ఆవిష్కరించిన సొసైటీ చైర్మన్ యెగుల నర్సింలు

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి సొసైటి చైర్మన్ ఎగుల నర్సింలు చేతుల మీదుగా క్యాలెండర్ ను మంగళావారం ఆవిష్కరించారు అనంతరం సొసైటి చైర్మన్ ఎగుల నర్సింలు మాట్లాడుతూ రైతులకు యాసంగి పంటల కోసం అన్ని రకాలుగా సొసైటీ నుండి సహాయ సహకారాలు అందిస్తామని ఎల్లవేళలా సొసైటీ అధ్యక్షుడు కార్యదర్శి అందుబాటులో ఉండి రైతులకు సదా సేవలో ఉంటారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు సికిందర్ రెడ్డి, మర్రి ప్రకాష్, కార్యదర్శి విశ్వనాథం, సొసైటీ సిబ్బంది బంకంటిసత్యం, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులో ఉన్న ప్రభుత్వ గురుకుల పాఠశాలలో ఐదో తరగతి ప్రవేశాల కొరకు ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ, జనరల్ విద్యార్థులు నేటి నుండి ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ రఘు చెప్పారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు 100 రూపాయలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రస్తుతం నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామానికి చెందిన ఏనుగు రాజిరెడ్డి అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స చేయించుకొని ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నాడు. ఈ మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 18 వేల రూపాయల చెక్కును జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి,టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి లు మంగళవారం రాజి రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మద్ది సూర్యకాంత్ రెడ్డి బాధితుని తరుపున ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, రైతుబంధు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు తక్కల్ల బాపురెడ్డి, వీడిసి ఉపాధ్యక్షులు ఏలేటి రమేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్లపల్లి వినోద్ గౌడ్, బొల్లారం మనోహర్ రెడ్డి,యాస గంగారెడ్డి, జిల్లెల్ల కొండల్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత

**సూర్య మాక్లూర్**



పోయిన సెల్ ఫోన్‌ను వెతికి పట్టుకున్న పోలీసులు మంగళవారం బాధితునికి అప్పగించారు. మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ వివరాలు ఇలా ఉన్నాయి.మండలంలోని చిక్లీ గ్రామానికీ చెందిన షేక్ ఆరిఫ్ సెల్ ఫోన్ పోయిందని గత నెలలో మాక్లూర్ ఠాణాలో పిర్యాదు చేయడం జరిగింది.వెంటనే సెల్ ఫోన్ పోగొట్టుకున్న ప్రాంతం వివరాలతో బాధితుడి పేరు,చిరునామా,గుర్తింపు పత్రం,ఓటీపీ కోసం ఫోన్ నంబరు ను ఫిర్యాదులో పొందుపర్చాలని సూచించారు.ఆయా వివరాలతో పోర్టల్లో నమోదు చేసిన అనంతరం పోగొట్టుకున్న ఫోన్ పనిచేయకుండా బ్లాక్ చేసి,ఎవరు వినియోగిస్తున్నారో గుర్తించేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు.ఐఎంఈఐ నంబరు సహాయంతో సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని బాధితుడికి తిరిగి అప్పగించినట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## గ్రామాలలో ప్రజలు ఐకమత్యంతో ఉండాలి

**సూర్య- బిక్కనూర్**



గ్రామాలలో ప్రజలు ఐక్యమత్యంతో ఉండాలని ఏఎస్ఐ జగదీష్ చెప్పారు. మంగళవారం సివిల్స్ రైట్స్ డే సందర్భంగా మండలంలోని జంగంపల్లిలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఏవైనా సమస్యలు ఉంటే గ్రామంలోనే పరిష్క రించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ గుడిసె బాబు, రెవెన్యూ సిబ్బంది బాలయ్య, మాజీ సర్పంచ్ గుండా రాజు, మాజీ ఎంపీటీసీ రామస్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**సూర్య రెంజల్**



విద్యార్థులకు నాణ్యమైనటువంటి భోజనాన్ని అందించాలని తహసిల్దార్ శ్రవణ్ కుమార్ సూచించారు. రెంజల్ మండలంలోని కందకుర్తి ఉర్దూ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహసిల్దార్ తనిఖీ చేశారు. తరగతులలో విద్యార్థులకు విద్యను అందిస్తున్న విద్యా బోధనపై అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. బియ్యాన్ని, సరుకులను పరిశీలించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. విద్యార్థులతో మాట్లాడి మౌలిక వసతులపై అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ కరీమ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మున్సిపల్ సామాగ్రి అపహరణపై మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు

## - చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్‌ల డిమాండ్

**సూర్య కామారెడ్డి**

గత 11 రోజుల క్రితం కామారెడ్డి మున్సిపాలిటీకి సంబంధించిన లక్షల రూపాయల విలువ గల రాగి, ఇనుప బోరు మోటర్ వస్తువులు,విద్యుత్ మీటర్లు ఇతర మున్సిపల్ సామాగ్రి మరియు వస్తువులను కొంత మంది అక్రమంగా అమ్ముకున్నారని మున్సిపల్ కమిషనర్‌కు గతంలో కౌన్సిలర్లు నిట్టు కృష్ణ మోహన్ రావు ముప్పారపు అపర్ణ ఆనంద్, ముదాం ప్రముఖ నవీన్‌లు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు చేసి 11 రోజులు అవుతున్న చర్యలుఎందుకు తీసుకోవడం లేదని మంగళవారం రోజు కమిషనర్‌ను నాయకులు నిట్టు వేణుగోపాల్ రావు కౌన్సిలర్లు నిట్టు కృష్ణ



మోహన్ రావు ముప్పారపు అపర్ణ ఆనంద్, ముదాం ప్రముఖ నవీన్ కలిసి నిలదీశారు. ఇప్పటి వరకు పోలీస్ ఫిర్యాదు ఎందుకు చేయలేదని కౌన్సిలర్లు మున్సిపల్ కమీషనర్ ను ప్రశ్నించారు. ఇందుకు కమిషనర్ తాను ఇక్కడకు వచ్చి ఐదు రోజులు అవుతుందని ఈ విషయంపై కలెక్టర్ ను కలిసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు వేణు గోపాల్ రావ్ మాట్లాడుతూ మున్సిపల్‌కు సంబంధించిన లక్షల విలువైన సామాగ్రిని కొంత మంది ఇంటి దొంగలే అమ్ముకున్నారని, ఆ విషయంపై అధికారులకు ఫిర్యాదు చేసిన ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదని ఆ విషయంపై కమిషనర్ ను మరొకసారి కలిసినట్టు తెలిపారు. ఈ విషయంపై అమ్ముకున్న దొంగలపై చర్యలు తీసుకునేవరకు ఊరుకోమని పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని అన్నారు. ఈ కార్య క్రమంలో నెట్ వేణుగోపాలరావు,ముప్పారాపు ఆనంద్ మూదాం నవీన్, అంజాత్ కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు.

## సునీల్ కుమార్ జన్మదిన వేడుకలు

**సూర్య మోర్తాడ్**



బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని ప్రజా నిలయంలో సునీల్ కుమార్ జన్మదిన వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలు ఒకరికొకరు కేకు తినిపించుకొని ఆనందంగా గడిపారు. అంతేకాకుండా సుమారు వంద మంది వరకు జన్మదినం సందర్భంగా రక్తదానం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడారు. సునీల్ కుమార్ బాల్కొండ నియోజకవర్గం ప్రజల శ్రేయస్సు కోరే మహోన్నతమైన వ్యక్తిత్వం గల వారని అన్నారు. అనుక్షణం ప్రజల బాగోగుల గురించి ఆలోచిస్తూ సాధ్యమైన మట్టుకు సహాయం చేసే మానవతవాదిగా కొనియాడారు. సమాజ సేవ కార్యక్రమంలో ఎప్పుడు ముందుండే సునీల్ కుమార్ గురించి ఎంత చెప్పిన తక్కువేనని పేర్కొన్నారు. రక్తదానం వల్ల ఆపద కాలంలో ఉన్న వారి ప్రాణాలు కాపాడిన వారి మౌతామనే ఉద్దేశ్యంతో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు రక్తదానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యాల రాములు, పాలెపు నరసయ్య, శివలింగ శ్రీనివాస్,ఎలా శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు,మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన కమిటీ నియామకం

**సూర్య,భీమ్‌గల్**



భీమ్‌గల్ మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కో చైర్మన్ అంగరి ప్రదీప్ అధ్యక్షతన మండల ముఖ్య నాయకుల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో భీమ్‌గల్ మండలంలోని 20 గ్రామాలకు గ్రామస్థాయి కమిటీలను ప్రకటించారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మండల అధ్యక్షుడిగా రవీందర్ భీమా, ప్రధాన కార్యదర్శిగా కార్తిక్, కోశాధికారిగా దినేష్ ముండి, ఉపాధ్యక్షులుగా సూర్యం, రాము లను నియమించారు. అనంతరం వారికి నియామక పత్రాలు అందించి రాష్ట్ర కో చైర్మన్ అంగరి ప్రదీప్ మాట్లాడుతూ “తమ అస్తిత్వం కోసం, ఆత్మగౌరవం కోసం మాలలు ఐక్యం కావల్సిన సమయం ఆసన్నమైంది. మాలలు నిశబ్దంగా ఉండడం వల్ల కుట్రదారులు మాల జాతిపై కుట్రలు చేస్తున్నారు. మనువాదులకు అమ్ముడుపోయిన కొందరు స్వార్థపరులు తమ స్వార్థం కోసం వర్గీకరణ పేరుతో దళితుల మధ్య చిచ్చు పెడుతున్నారు. ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం. ఆర్ఎస్ఎస్, బీజేపీలకు మాదిగలపై నిజంగా ప్రేమ ఉంటే పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టీ వర్గీకరణ చేయాలి. అలా కాకుండా రాష్ట్రాలకు అధికారం ఇవ్వడం రాజ్యాంగ వ్యతిరేకం. అందుకే మాలలుగా మేం వర్గీకరణను వ్యతిరేకిస్తున్నామని, రాష్ట్రంలోని ప్రతి మాలపల్లెకు, మాల గడప గడపకు ఉద్యమాన్ని విస్తరించి రాబోయే రోజుల్లో మాలలకు వ్యతిరేకంగా పని చేసే ఏ రాజకీయ పార్టీనైనా బొంద పెడతాం” అని అన్నారు. కమిటీ సభ్యులు ప్రమాణం అనంతరం మాలజాతి అభివృద్ధి కొరకు పాటుపడతామని ఉద్యమం బలోపేతానికి శక్తి వాంఛనా లేకుండా కృషి చేస్తామని తెలిపారు.

## బీసీ రాజ్యాధికారి సమితి జిల్లా అధ్యక్షుడిగా కుమ్మరి యాదగిరి

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన బీసీ నాయకుల సమావేశంలో బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర నాయకులు కాముని సుదర్శన్ నేత ఆధ్వర్యంలో రాజ్యాధికార సమితి కామారెడ్డి జిల్లా నూతన అధ్యక్షునిగా ఎన్నికలు నిర్వహించారు ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు కాముని సుదర్శన్ నేత మాట్లాడుతూ బీసీ రాజ్యాధికార సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా పిట్లం కు చెందిన కుమ్మరి యాదగిరిని నియమించడం జరిగిందన్నారు అనంతరం యాదగిరి మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక చేసిన రాష్ట్ర నాయకులు కాముని సుదర్శన్ నేత గారికి ఇతర జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు అందరికీ అందుబాటులో ఉంటూ జిల్లాలో సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆధ్వర్యంలో బీసీ రాజ్యాధికార ఇది రాష్ట్ర నాయకులు కామన్ సుదర్శన్, నేత చింతల శంకర్, నేత రజనీత, శ్రవణ్ కుమార్ గౌడ్, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి రాజేందర్, సాధశివానగర్ మండల్ ఇంచార్జ్ రాజు, కామారెడ్డి పట్టణ నాయకులు అల్వాల గోపాల్, పెంటయ్య, పిట్లం బాబు, మహబూబ్, ఇతరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

**సూర్య మోర్తాడ్**



మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ జన్మదినం సందర్భంగా డిసిసిబి డైరెక్టర్ మోత్కు భూమ న్న అంగన్వాడి కేంద్రాల్లో గల పేద విద్యార్థిని, విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నుల పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. అంగన్వాడి కేంద్రాల్లో సుమారు 50 మంది విద్యార్థిని, విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులను అందజేసినట్లు తెలిపారు. ముత్యాల సునీల్ కుమార్ అనునిత్యం పేదవారికి సహాయం చేయాలని చెబుతుంటారని ఆయన అడుగుజాడల్లోనే మేమందరం నడుచుకోవడం కర్తవ్యంగా భావిస్తామన్నారు. సునీల్ కుమార్ అంటేనే చిన్న పెద్ద తారతమ్యం లేకుండా అభిమానించే వారు అధిక మొత్తంలో ఉంటారన్నారు. ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం అందించే మహానుభావుడని అందుకే మండలం పరిధి గ్రామాల్లో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో కమ్మర్ పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నవీద్, దేవదాస్ పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్ట సూచిక బోర్డు ఏర్పాటు చేయాలి

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయం వద్ద సమాచార హక్కు చట్టం సూచిక బోర్డును ఏర్పాటు చేయాలని, సమాచార హక్కు చట్టం జిల్లా ప్రతినిధి గంగల రవీందర్ చెప్పారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక విద్యుత్ కార్యాలయం వద్ద సమాచార హక్కు చట్టం బోర్డు ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ ఏఈ సంకీర్త్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధి కర్రోళ్ల రాజు ఉన్నారు.

## ఘనంగా సునీల్ కుమార్ జన్మదిన వేడుకలు

**సూర్య, భీమ్‌గల్**



భీమ్‌గల్ మండల కేంద్రం లో మంగళవారం బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునిల్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ దంపతులు కన్నె ప్రేమలత, సురేందర్ ఆధ్వర్యంలో అయ్యప్ప ఆలయం వద్ద అన్నదానం నిర్వహించారు. జన్మదిన సందర్భంగా మండల కేంద్రంలో హరిజనవాడ స్కూల్‌లో నోటు పాఠశాల విద్యార్థులకు బుక్కులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా అయ్యప్ప ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి ముత్యాల సునిల్ కుమార్ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఇలాంటి పుట్టిన రోజులు ఇంకా ఎన్నో జరుపుకోవాలని, ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం భగవంతుడు ప్రసాదించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బొదిరే స్వామి, డీసీసీ డెలికేట్ సెక్రటరీ కుంట రమేష్, పట్టణ అధ్యక్షుడు జేజే నర్సయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పర్శ అనంత్ రావు, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు వాక మహేష్, యువజన నాయకుడు నాగేంద్ర, నాయకులు పోల్సాని రంజిత్, గుర్జికింది రంజిత్, చరణ్, కల్పన, గంగామణి, పల్లె శేఖర్, నీలం రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ధన త్రయోదశి సందర్భంగా అన్నప్రసాద కార్యక్రమం

**సూర్య కామారెడ్డి**



ధన త్రయోదశి సందర్భంగా శ్రీ భగవాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది శ్రీ స్వర్ణయుగ కల్కి భగవాన్ ఆలయంలో అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం ఆరోగ్య పూజ మరియు అన్నప్రసాద కార్యక్రమాన్ని గడిచిన నాలుగు సంత్సరాలుగా నిర్వహించడం జరుగుతుందని, నేటి అన్నప్రసాదానికి దాతలుగా పార్శి మంజుల శ్రీనివాస్,వారి కుమారులు ప్రగత్,పృథ్వి లు ముందుకు రావడం జరిగిందని వారికి ఆలయ సేవకులు సన్మానం చేసి తీర్థ ప్రసాదాలను అందజేసి అభినందించడం జరిగింది. ఆన్నప్రసాద కార్యక్రమానికి ఆర్థికంగా సహకరించాలనుకునే దాతలు ఏర్రం చంద్రశేఖర్ 9849601438 ను సంప్రదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ పరంజ్యోతి భగవతి భగవాన్ ఆలయ



సేవకులు ఎర్రం విజయ్ కుమార్, సిద్ధంశెట్టి శ్రీనివాస్, దిగంబర్, సంతోష్,వినోద్,స్వరూప చంద్రకళ ఆలయ న్యాయ సలహాదారులు డాక్టర్ బాలు పాల్గొనడం జరిగింది.

## పి ఆర్ టి యు క్యాలెండర్ల ఆవిష్కరణ

**సూర్య రెంజల్**

మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో పిఆర్టియు రెంజల్ మండల శాఖ ఏర్పాటు చేసిన క్యాలెండర్ ఆవిష్కరణను తహసిల్దార్ శ్రవణ్ కుమార్ ఎంపీడీవో వెంకటేష్ జాదవ్‌లు ప్రారంభించారు. మంగళవారం రెంజల్ పిఆర్టియు మండల శాఖ అధ్యక్షులు సోమలింగం గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రావణ్ కుమార్‌ల ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణను చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించడంలో పీఆర్టియు ఎంతో కృషి ఉందన్నారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు, పిఆర్టియు జిల్లా మాజీ అధ్యక్షులు శంకర్, సూపర్డెంట్ శ్రీనివాస్, పిఆర్టియు అసోసియేట్ రాష్ట్ర నరసింహారెడ్డి, నాందేవ్, కృష్ణ, శంకర్,మండల అధ్యక్షులు హాజీమ్ తాహెర్, ప్రాథమిక సభ్యులు శ్రీనివాస్, వినోద్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ఆరో వార్డులో సింగిల్ ఫేస్ మోటర్ బిగించి నీటి సమస్యను తీర్చిన మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్

**సూర్య ఎల్లారెడ్డి**




ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో గత కొన్ని రోజులుగా ఆరో వార్డు ఎస్సీ కాలనీలో నీటి ఎద్దడి ఉండడం తో మున్సిపల్ కౌన్సిలర్ సంఘని బాలమణి పోచయ్య సమస్యను గుర్తించి మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ దృష్టికి తీసుకువెళ్లగా సోమవారం మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ ఆరో వార్డులో పర్యటించి వార్డు ప్రజలతో మాట్లాడి నూతన సింగిల్ ఫేస్ మోటారును బోరు బావిలో బిగించి ప్రజల నీటి సమస్యను తీర్చడం జరిగిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పద్మ శ్రీకాంత్‌తో పాటు వార్డ్ కౌన్సిలర్ సంఘని, భాలమని, పోచయ్య, 12వ వార్డు కౌన్సిలర్ జంగం నీలకంఠం, కాంగ్రెస్ నాయకులు, మంచిర్యాల విద్యాసాగర్ పోచయ్యతో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

# సూర్య దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తాహాసిల్దార్, ఎస్సై

**సూర్య - నవీపేట్**

నూతన సంవత్సర సూర్య దినపత్రిక క్యాలెండర్ ను మండల స్థాయి అధికారులై తహసిల్దార్ వెంకట్ రమణ, ఎస్సై వినయ్ కుమార్ లు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్య దినపత్రిక కుటుంబ సభ్యులకు, మండల ప్రజలకు, ప్రజాప్రతినిధు లకు, అధికారులకు, ఉద్యోగ సిబ్బందికి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా పాలనలో పత్రికలు,




ప్రజలు భాగస్వాములు కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజల పక్షాన పనిచేస్తు ప్రజల వాస్తవ సమస్యలను పత్రికలు అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలుపుతూ సూర్య దినపత్రిక సేవలను కొనియాడారు. ఈ కార్య క్రమంలో ఉప తాహాసిల్దార్ తెలంగాణరావు, సూర్య దినపత్రిక విలేఖరి అబ్బన్న,మోకన్ పల్లి తాజా మాజీ సర్పంచ్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ అధ్యక్షుడు అర్ కృష్ణయ్య చేతుల మీదుగా

# జ్ఞాపికను అందుకున్న జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్ నేత

**సూర్య ఎల్లారెడ్డి**

హైదరాబాద్లోని కాచిగూడ అభినందన్ గ్రాండ్ హోటల్ లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు అర్ కృష్ణయ్య సమక్షంలో తెలంగాణ బీసీ లేక్చ రర్స్ సంఘం అధ్యక్షుడిగా కాముని సుదర్శన్ నేత ఎన్నికైన సందర్భంగా ఆర్ కృష్ణయ్య శాలువాతో సన్మానించి మేమెం టోను అందజేశారు అనంతరం బీసీలను చైతన్య పరుస్తున్న కామారెడ్డి జిల్లా జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు చింతల శంకర్ నేత ను ఆర్ కృష్ణయ్య శాలువా కప్పి జ్ఞాపికను అంద



జేశారు. జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆదేశాలతో చింతల శంకర్ నేత మాట్లాడుతూ బి.సి లు ఐక్యతతో, ముందుకు సాగాలనీ జ్యోతిభాపులే, సావిత్రి బాయి పూలే లాంటి మహనీయులను స్పూర్తిగా తీసుకోవాలనీ, అన్ని రంగాల్లో సాధికారత సాధించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా బి.సిలను చైతన్యం చేయ్యడమే తన లక్ష్యమని అన్నారు బి.సిల జనాభా ప్రకారం విద్య, ఉద్యోగ, వివిధ అన్ని రంగాల్లో బిసిల వాటా దక్కలని అప్పుడే బీసీలకు సామాజికంగా రక్షణగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు, పాల్గొన్నారు.

## బేడ బుడగ జంగం నూతన కార్యవర్గం ఏర్పాటు జిల్లా ఉపాధ్యక్షులు అనరాశి గిర్నీ వెంకటి

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లా మరియు పట్టణ ప్రజలకు మరియు కామారెడ్డి జిల్లా బేడ బుడగ జంగం కులస్తులకు, పత్రికేయులకు, నూతన సంవత్సర శుభాకాంక్షలు మరియు నూతన కమిటీ ఎన్నికైన జిల్లా కమిటీకి మరియు జిల్లా యువజన కమిటీకి ధన్యవాదములు. నాకు ఇచ్చిన ఉపాధ్యక్ష పదవిని నా మీద నమ్మకముతో జిల్లా కమిటీలో జిల్లా ఉపాధ్యక్ష పదవి ఇచ్చినందుకు ప్రతి ఒక్క కులస్తులకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ ముందు భవిష్యత్తులో మన కుల బిడ్డలు అక్షరస్యులుగా మారాలని,ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని, జిల్లా బేడ బుడగ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అన్న రాసి గిరిని వెంకటి మాట్లాడుతూ మన కులస్తులకు అన్నివేళలా అండగా ఉంటామని ఉంటూ అందరి మన్ననలు పొందుతూ కులస్తులతో సహకరిస్తానని మనవి చేసుకుంటున్నాను. మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతునన్నారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగ సంఘం జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రాజ్యాధికారి సమితి జిల్లా అధ్యక్షుడిగా కుమ్మరి యాదగిరి

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో మంగళ వారం నిర్వహించిన బీసీ నాయకుల సమావేశంలో బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర నాయకులు కాముని సుదర్శన్ నేత ఆధ్వర్యంలో రాజ్యాధికార సమితి



కామారెడ్డి జిల్లా నూతన అధ్యక్షునిగా ఎన్నికలు నిర్వహించారు ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు కాముని సుదర్శన్ నేత మాట్లాడుతూ బీసీ రాజ్యాధికార సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా పిట్లం కు చెందిన కుమ్మరి యాదగిరిని నియమించడం జరిగిందన్నారు అనంతరం యాదగిరి మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక చేసిన రాష్ట్ర నాయకులు కాముని సుదర్శన్ నేత గారికి ఇతర జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు అందరికీ అందుబాటులో ఉంటూ జిల్లాలో సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్య క్రమంలో ఆధ్వర్యంలో బీసీ రాజ్యాధికార ఇది రాష్ట్ర నాయకులు కామన్ సుదర్శన్ నేత చింతల శంకర్ నేత రజనీత శ్రవణ్ కుమార్ గౌడ్ జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి రాజేందర్ సాధశి వానగర్ మండల్ ఇంచార్జ్ రాజు కామారెడ్డి పట్టణ నాయకులు అల్వల గోపాల్ పెంటయ్య పిట్లం బాబు మహబూబ్ ఇతరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

**సూర్య, బోధన్**

నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజ కవర్గం సాలూర గ్రామ కేంద్రం లోని వాగ్దేవి విద్యా నికేతన్ ప్రైవేట్ ప్రాథమిక పాఠశాలలో ఫుడ్ ఫెస్టి వల్ మరియు వ్యవసాయ విద్య కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రవీందర్



రెడ్డి మరియు ఉపాధ్యాయులు సహకారంతో పిల్లలను ఇంటి వంటకాల గురించి ప్రయోజనాలు తెలియపరచడానికి మరియు అలాగే వ్యవసాయ దారులు పండించే పంటలు విధానాన్ని నేర్పించడం జరిగింది. బయట దొరికే తిను బండారు అలవాటు పడకుండా తమ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోగలిగే విషయాలు గురించి క్లుప్తంగా తెలియపరిచారు. ఉపాధ్యా యులతో పాటు విద్యార్థులు తమ ఇంటి నుండి వివిధ రకాల. 133 రకాల వంటలను వండి తేవడం జరిగింది మరియు 11 రకాల పంటలను పాఠశాల ఆవరణలో పండించే విధానం ఎంతో అద్భుతంగా విద్యార్థులు సాగు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు బంధువులు వచ్చి తమ ఆనందాన్ని వెల్లడించడం జరిగింది విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియపరచడం జరిగింది.

## ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయునికి వీడుకోలు సన్మానం

**సూర్య - నవీపేట్**

మండలంలో గల మద్దేపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశా లలో ప్రధానోపాధ్యాయునిగా ఆరు సంవత్సరాల విధులు నిర్వహించిన ఉపాధ్యాయుడు పిఆర్టియు రాష్ట్ర అసోసియే షన్ అధ్యక్షుడు భవంతి గోవర్ధన్ కు మంగళవారం మద్ధేపల్లి పాఠశాల విద్యార్థులు చపట్లతో ఘనంగా వీడ్కోలు పలికారు. అనంతరం నవీపేట్ మహోదయ క్లబ్ ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు.

## ఉపాధి హామీ కూలీల వేతనాన్ని 600కు పెంచాలి

**సూర్య రెంజల్**

ఉపాధి హామీ కూలీల వేతనాన్ని 600కు పెంచి, 200 రోజుల పని దినాన్ని కల్పించాలంటూ అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్ డిమాండ్ చేశారు. మంగళవారం రెంజల్ మండలంలోని బోర్గం గ్రామంలో గోడ పోస్టర్ల ఆవిష్కరణ చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ చిన్న సన్నకారు, మధ్యతరగతి రైతులకు శరత్తులు లేకుండా రుణమాఫీ చేయాల న్నారు. సామాజిక ఆర్థిక రాజకీయ, న్యాయం అమలు చేయాలని కోరారు. పోడు భూమి సాగుదారులకు పట్టాలు ఇవ్వాలని, భూమిలేని వారికి ప్రభుత్వ భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్ర శివారులో ఉన్న ప్రభుత్వ గురుకుల పాఠశాలలో ఐదో తరగతి ప్రవేశాల కొరకు ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ, జనరల్ విద్యార్థులు నేటి నుండి ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ రఘు చెప్పారు. మంగళ వారం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు 100 రూపా యలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రస్తుతం నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామానికి చెందిన ఏనుగు రాజిరెడ్డి అనా రోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స చేయించుకొని ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నాడు. ఈ మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 18 వేల రూపాయల చెక్కును జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి,టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి లు మంగళవారం రాజి రెడ్డికి అందజేశారు. ఈ సంద ర్భంగా గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మద్ది సూర్యకాంత్ రెడ్డి బాధితుని తరుపున ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, రైతుబంధు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు తక్కల్ల బాపురెడ్డి, వీడిసి ఉపాధ్యక్షులు ఏలేటి రమేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు గొల్లపల్లి వినోద్ గౌడ్, బొల్లారం మనోహర్ రెడ్డి,యాస గంగారెడ్డి, జిల్లెల్ల కొండల్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత

**సూర్య మాక్లూర్**

పోయిన సెల్ ఫోన్‌ను వెతికి పట్టుకున్న పోలీసులు మంగళవారం బాధితునికి అప్పగి ంచారు. మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ వివరా లు ఇలా ఉన్నాయి.మండలంలోని చిక్లీ గ్రామానికీ చెందిన షేక్ ఆరిఫ్ సెల్ ఫోన్ పోయిందని గత నెలలో మాక్లూర్ ఠాణాలో పిర్యాదు చేయడం జరిగింది.వెంటనే సెల్ ఫోన్ పోగొట్టుకున్న ప్రాంతం వివరాలతో బాధితుడి పేరు,చిరునామా,గుర్తింపు పత్రం,ఓటీపీ కోసం ఫోన్ నంబరు ను ఫిర్యాదులో పొందుపర్చాలని సూచించారు.ఆయా వివరాలతో పోర్టల్లో నమోదు చేసిన అనంతరం పోగొట్టుకున్న ఫోన్ పనిచేయకుండా బ్లాక్ చేసి,ఎవరు వినియోగిస్తున్నారో గుర్తించేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు.ఐఎంఈఐ నంబరు సహాయంతో సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని బాధితుడికి తిరిగి అప్పగించినట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## గ్రామాలలో ప్రజలు ఐకమత్యంతో ఉండాలి

**సూర్య- బిక్కనూర్**

గ్రామాలలో ప్రజలు ఐక్యమత్యంతో ఉండాలని ఏఎస్ఐ జగదీష్ చెప్పారు. మంగళవారం సివిల్స్ రైట్స్ డే సందర్భంగా మండలంలోని జంగంపల్లిలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఏవైనా సమస్యలు ఉంటే గ్రామంలోనే పరిష్క రించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచా యతీ సెక్రటరీ గుడిసె బాబు, రెవెన్యూ సిబ్బంది బాలయ్య, మాజీ సర్పంచ్ గుండా రాజు, మాజీ ఎంపీటీసీ రామస్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**సూర్య రెంజల్**

విద్యార్థులకు నాణ్యమైనటు వంటి భోజనాన్ని అందించా లని తహసిల్దార్ శ్రవణ్ కుమా ర్ సూచించారు. రెంజల్ మండలంలోని కందకుర్తి ఉర్దూ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహసిల్దార్ తనిఖీ చేశారు. తరగతులలో విద్యార్థులకు విద్యను అందిస్తున్న విద్యా బోధనపై అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ సంబంధిం చిన వివరాలు తెలుసుకున్నారు. బియ్యాన్ని, సరుకులను పరిశీలించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. విద్యా ర్థులతో మాట్లాడి మౌలిక వసతులపై అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ కరీమ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## బిక్కనూర్ ఇంచార్జ్ ఎస్ఐగా ఆంజనేయులు

**సూర్య- బిక్కనూర్**

మండల ఇన్చార్జ్ ఎస్ఐగా దోమకొండ ఎస్సై ఆంజ నేయులును జిల్లా ఎస్పీ సింధు శర్మ ఆదేశాల మేర కు నియమించారు. బికనూర్ ఎస్సైగా పనిచేసిన సాయికుమార్ ఇటీవల ఆత్మహత్య చేసుకోవడంతో దోమకొండ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఆంజ నేయులుకు బిక్కనూర్ ఎస్సైగా అదనపు బాధ్యతలు అప్పగించారు.

## నూడా చైర్మన్ సన్మానించిన సాయిబాబా ఆలయ కమిటీ

**సూర్య ఇందుర్**

హమల్ వాడిలో గల శ్రీ సంతోషి మాత సాయిబాబా ఆలయ అభి వృద్ధి కమిటి ఆహ్వానం మేరకు నూడా చైర్మన్ కేశ వేణు గుడిలో జరుగుతున్న పనులని మంగళ వారం సమీక్షించడం జరిగింది.